

అర్హులందరికీ చేయూత పెన్షన్లు అందేలా కృషి

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శనివారం | 14 నవంబరు , 2026 | పేజీలు : 6

ఖరీఫ్ ధాన్యం కొనుగోలు
10 రోజుల్లో పూర్తి చేయాలి

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
2028 జూన్ వరకు ఎస్ఎల్‌బిసి సారంగం పూర్తయితే జిల్లాలో 4 లక్షల ఎకరాల్లో పంటలు సాగు



ప్రజాపక్షం/నల్లగొండ : ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రానున్న 10 రోజుల్లో ముగించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్,మున్సిపల్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్, ధాన్యం సేకరణ అధికారులతో 2026 27 ఖరీఫ్ ధాన్యం సేకరణపై సమీక్షించారు.నల్లగొండ, నకిరేకల్ నియోజకవర్గాలలో ధాన్యం ముందుగా కొనుగోలు కేంద్రాలకు వస్తుందని, ఈ రెండు నియోజకవర్గాలలో ముందుగా కొనుగోలు పూర్తి చేయాలని చెప్పారు.అన్ని శాఖల సమన్వయంతో 10 రోజుల్లో కొనుగోలు ముగించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం నిల్వకు ప్రభుత్వ గోదాములను వినియోగిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. వచ్చే 2 సంవత్సరాల నాటికి జిల్లాలో గోదాములను సిద్ధం చేయాలని,2028 జూన్ వరకు ఎస్ఎల్‌బిసీ సారంగం పూర్తయితే జిల్లాలో 4 లక్షల ఎకరాల్లో పంటలు సాగవుతాయని మంత్రి అన్నారు.ఎలొనిసోను దృష్టిలో ఉంచుకొని తాగు,సాగునీరు,విద్యుత్తు, ఆరుతడి పంటల సాగుపై ప్రజలను చైతన్యం చేయాలని ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం 14 గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్నామని ఎస్పీడీసీఎల్ ఎస్ఈ శ్రీనివాసరావు తెలిపారు.చందనపల్లి డంపింగ్ యార్డ్‌ను గ్రామాలు లేని చోట 100 ఎకరాల స్థలంలోకి తరలించాలని,ఛాయా సోమేశ్వర స్వామి దేవాలయాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసే దృష్ట్యా వెంటనే చర్యలు చేపట్టాలని కలెక్టర్‌ను ఆదేశించారు.సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు హఫీజ్ ఖాన్,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి,పౌరసరఫరాల,వ్యవసాయ,అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



తల్లిని ఇంట్లో నిండి గెంటేసిన కుమారులు
వయోవృద్ధుల దినోత్సం రోజే తల్లికి అవమానం

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : వయోవృద్ధుల దినోత్సం రోజే ఓ తల్లికి తీరని అవమానం జరిగింది. పిల్లలను అల్లారు ముద్దుగా పెంచి, పెద్ద చేసి పెళ్లిళ్లు చేసిన తల్లికి చివరకు వీధిన పడే పరిస్థితి వచ్చింది. సూర్యాపేట జిల్లా కేంద్రం 15వ వార్డుకు చెందిన తాడూరి నర్సమ్మ, చంద్రయ్య దంపతులకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. అందరికి పెళ్లిళ్లు అయ్యాయి. వీరికి సొంత ఇల్లు కూడా లేదు. 9 సంవత్సరాల క్రితం చంద్ర య్య అనారోగ్యంతో మృతి చెందారు. అప్పటి నుండి కుమారుల ఇళ్ళలోనే ఉంటున్న నర్సమ్మను శుక్రవారం ఇంటి నుండి గెంటేసినట్లు బాధితురాలు తెలిపారు. వీధిన పడిన నర్సమ్మను చూసి స్థానికులు కంట తడి పెట్టారు. స్థానికులే ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఆమె వీధి అరుగుపై కాలం గడుపుతున్నారు. అధికారు లు స్పందించి తనను అనాధాశ్రమానికి పంపించాలని బాధితురాలు, స్థానికులు కోరుతున్నారు. ఇలాంటి ఘటనలపై అధికారులు కఠిన చర్యలు తీసుకుం టేనే పునరావృతం కావని స్థానికులు ఆగ్రం వ్యక్తం చేస్తున్నారు.

తూతూ మంత్రంగా కల్వర్టు నిర్మాణం

ప్రజాపక్షం/మర్రిగూడ : మండలంలోని శివన్నగూడ నుండి అంతం పేటకు వెళ్లే రహదారిలో కల్వర్టు నిర్మాణ పనులపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వర్షా కాలంలో ఈ వాగు భారీగా వరద ప్రవహిస్తూ ఉండగా ప్రస్తుతం నాలుగు అడుగుల వెడల్పు కలిగిన సిమెంటు పైపులను సింగిల్ లైన్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది.ఈనిర్మాణ లోపంతో భవిష్యత్తులో భారీ వరద నీటి ప్రవాహానికి సరిపోకపోతే రహదారి కొట్టుకుపోయే ప్రమాదం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.వాగు నీటి ప్రవాహ సామర్థ్యాన్ని శా)యంగా అంచనా వేసిన తరువాతే పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. కనీసం నాలుగు లైన్లలో నాలుగు అడుగుల వెడల్పు కలిగిన పైపులు ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. వరద నీరు సాఫీగా వెళ్లేలా పైపుల వద్ద నీరు నిలిచిపోకుండా తగిన ఇంజనీరింగ్ ప్రమాణాలతో పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన మార్పులు చేపట్టాలని,ఇప్పుడే జాగ్రత్తలు తీసుకుంటే భవిష్యత్తులో రహదారి దెబ్బతినే ప్రమాదాన్ని నివారించుకోవచ్చని కోరుతున్నారు.అధికారులు స్పందించి ప్రజా రవాణాకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



కార్మికుల సంక్షేమబోర్డును కాపాడుకుందాం
ఎఐటియుసి ఆధ్వర్యంలో కార్యాలయం ముందు ధర్నా



వివరాలు మెయిన్‌లో

డ్రగ్స్ రహిత జిల్లాగా నల్లగొండ



పిల్లలే దేశానికి భవిష్యత్తు, వారి భద్రత, భవిష్యత్తు సమాజం అందరి బాధ్యత కలెక్టర్ బి. చంద్రశేఖర్

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : నల్లగొండ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. పిల్లలే దేశానికి భవిష్యత్తు అని, విద్యార్థులను చెడు అలవాట్లకు దూరంగా ఉంచి మంచి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. బాలికల హాస్టళ్లలో పూర్తిగా మహిళా సిబ్బందినే నియమించాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఎన్‌కార్డ్ సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని పాఠశాలలు, హాస్టళ్ల పరిసర ప్రాంతాల్లో గంజాయి, మద్యం,సిగరెట్లు,గుట్కా వంటి మత్తు పదార్థాలు విక్రయించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నిద మనూరు స్కావెంజర్ హాస్టల్‌లో విద్యార్థులు ఎదుర్కొన్న ఇబ్బందుల నేపథ్యంలో బాలికల హాస్టళ్లలో మహిళా సిబ్బందిని మాత్రమే నియమించాలని, పురుష సిబ్బందికి ఎలాంటి అవకాశం కల్పించకూడదని అధికారులను ఆదేశించారు. పెద్దపూర బాలుర హాస్టల్‌లో జరిగిన ఘటనపై సంబంధిత జిల్లా అధికారి (డీటీడబ్ల్యూఓ) ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించాలని సూచించారు.సమావేశంలో జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్,జిల్లా రెవెన్యూ అధికారి దశరథ్, జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



పిల్లలకు పోషకాహారాన్ని అందజేయాలి

ప్రజాపక్షం/అర్వపల్లి : పిల్లలకు సరైన పౌష్టికాహారాన్ని అందజేయాలని ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ నగేష్ అన్నారు. మండల కేంద్రంలోని జాజిరెడ్డి గూడెం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి ఎన్ఆర్‌సి సెంటర్‌కు పంపించడం వల్ల కలిగే ప్రయోజనాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు సైదమ్మ, శకుంతల, అంగన్‌వాడీ టీచర్ భాగ్యమ్మ, ఆశా కార్యకర్తలు నాగమ్మ, సైదమ్మ పాల్గొన్నారు.

ఉద్యమకారుడి కుటుంబానికి అండగా ఉంటా



ప్రజాపక్షం/హుజూర్‌నగర్: తెలంగాణ మలిదశ ఉద్యమకారుని కుటుంబానికి అన్ని వేళల్లో అండగా ఉంటామని హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే, బిజేపి పార్టీ ఎన్ఆర్ఐ సెల్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణానికి చెందిన మలిదశ ఉద్యమకారుడు దుండిగల నారాయణ అనారోగ్యంతో మృతి చెందారు. నారాయణ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలువేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మలిదశ ఉద్యమకారులు దొడ్డ నర్సింహారావు, మాజీ కౌన్సిలర్ కె.ఎల్ఎన్‌రావు, బిజేపి నాయకులు సోమగాని ప్రదీప్, విజయ్ పాల్గొన్నారు.

చిట్యాలలో బెల్ట్ దుకాణాలను నియంత్రించాలి

**ప్రజాపక్షం/చిట్యాలఃఃః



కూలీలకు జీవన ప్రమాణాలను పెంచడంలో మెట్లు ముఖ్య పాత్ర

ప్రజాపక్షం/అర్వపల్లి : వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజవిక్ మిషన్ (విబిజిరామ్జి పథకం) పథకం కింద పనులు నిర్వహిస్తున్న కూలీలకు జీవన ప్రమాణాలు పెంచడంలో మెట్లు ముఖ్య పాత్ర పోషించాలని మండల ఎంపిడిఓ ఝాన్సీ అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మెట్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెట్లు ప్రతిరోజు కూలీలకు హాజరు తీసుకోవడం మానిటరింగ్ చేయడం వారికి వేతనాలు నూతన జాబు అందించడంలోనూ మెట్లు పని చేయాలని అన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ తెలుగు టెక్నిక్ అసిస్టెంట్లకు పంచాయితీ కార్యదర్శులకు మెట్లు సహకారము అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ ఇరుగు నాగయ్య, ఈసి సంద మహేష్, టెక్నికల్ అసిస్టెంట్లు యాదమ్మ, దీపిక, నాగమణి, మెట్లు పాల్గొన్నారు.

మౌలిక వసతులు ఏర్పాటు చేయడం సంతోషకరం



ప్రజాపక్షం/అర్వపల్లి : పాఠశాలకు మౌలిక వసతులు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన గ్రామ సర్పంచ్ బింగి కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం జాజి రెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఏడు బీరువాలు, లైబ్రరీ థ్రబరీ, బెంచీలు, చైర్లు, విద్యార్థులకు చైర్లు సుధాకర్ పివిసి అధినేత మీలా మహాదేవ్ తరపున ఆమంచి అచ్యుత్ శర్మశ్రీ, గుండా రమేష్ అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, ఎంఇఓ బాలు నాయక్‌లు వారిని సన్మానించారు. ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు మంజుల, ఉపాధ్యాయులు జయ, పురుషోత్తం, మల్లిక, వెంకటేశ్వర్లు, జ్ఞానేశ్వర్, సైదులు, కిషోర్, వెంకట్ పాల్గొన్నారు.

పిహెచ్‌సి ఆకస్మిక తనిఖీ

ప్రజాపక్షం/పెన్‌పహాడ్ : మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ నాజియా, డాక్టర్ శ్రీశైలం శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, వివిధ విభాగాల రిజిస్టర్లు, రికార్డుల నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు. పిహెచ్‌సి పరిధిలో అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాల ప్రగతిపై ఆరా తీసి, వైద్య సేవలను మరింత మెరుగుపరచాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షలో పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రాజేష్, ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



మౌలిక సదుపాయాలు కల్పించడం అభినందనీయం



ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ (ఆత్మకూర్(ఎస్)) : ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు వి. శ్రవణ్ కుమార్ అన్నారు. సూర్యాపేటకు చెందిన ప్రముఖ సంస్థ సుధాకర్ పివిసి వారు ఆత్మకూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రంథాలయం కొరకు 2 బీరువాలు, 16 కుర్చీలు, సైన్స్ ల్యాబ్ మెటీరియల్, క్రీడా సామాగ్రిని అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మౌళిక సదుపాయాలు కల్పించిన కంపెనీ అధినేత మీలా మహాదేవ్, ప్రత్యేక చొరవ తీసుకున్న అచ్యుత శర్మ, గుండా రమేష్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధి అచ్యుతశర్మ మాట్లాడుతూ సామాజిక బాధ్యత(సిఎస్ఆర్)లో భాగంగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తమ సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ఈ వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని చదువుతోపాటు క్రీడల్లోనూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాటయ్య, పంచాయితీ సెక్రటరీ సుధాకర్, ఉపాధ్యాయులు సుదర్శన్ రెడ్డి, చంద్రశేఖర్, మల్లారెడ్డి, శిరీష, మల్లేశ్వరి, రఘు, రామచంద్రయ్య, రమేష్, శోభ, జగన్ పాల్గొన్నారు.

మహిళా సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన



ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం: యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని కొత్తగూడెం గ్రామపంచాయతీలో మహిళా సంఘ భవన నిర్మాణానికి, పాఠశాల పహారీ గోడ నిర్మాణానికి సర్పంచ్ చెరుకుపల్లి బీరయ్య శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు శాసనసభ్యులు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మహిళా సంఘ భవన నిర్మాణానికి 10 లక్షలు, పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి ఆరు లక్షల రూపాయల నిధులు విడుదల అయినాయన్నారు. మహిళా సంఘం భవన నిర్మాణం, పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి, సహకరించినటువంటి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి గ్రామపంచాయతీ పాలకవర్గం, కొత్తగూడెం గ్రామ ప్రజలు,ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఉప సర్పంచ్ రాచకొండ సాలమ్మ, పంచాయతీ కార్యదర్శి గంగారం, వార్డు మెంబర్లు, నీళ్ల అరుణ, సురకంటి జనార్దన్ రెడ్డి, వివో పాక సత్తమ్మ, వట్టిపల్లి రాములమ్మ, రొమ్ముల జంగమ్మ, చెరుకుపల్లి రవణమ్మ, కొమ్ము మల్లేష్, గుదే మల్లేష్,చెరుకుపల్లి ముత్యాలు, అంతటి రాములు,గ్రామ ప్రజలు,గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు ఖాతాదారులందరూ బీమా చేయించుకోవాలి



ప్రజాపక్షం/మోత్కూరు: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సామాజిక భద్రతా పథకాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, బ్యాంకు ఖాతా ఉన్న అర్హులందరూ తప్పనిసరిగా బీమా చేయించుకోవాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (AGM) హేమలత సూచించారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం పొడిచేడు గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత, బ్యాంకింగ్ సేవలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్బీఐ ఏజీఎం హేమలత మాట్లాడుతూ... ఆర్బీఐ నిబంధనల ప్రకారం బ్యాంకు అధికారులెవరూ ఫోన్లు చేసి వ్యక్తిగత వివరాలు గానీ, ఓటీపీలు గానీ అడగరని స్పష్టం చేశారు. పొరపాటున సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సైదులు, ఉపసర్పంచ్ లింగయ్య, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్వర్లు, తెలంగాణ గ్రామీణ బ్యాంకు మోత్కూరు బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణ, సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ (SST) ఎన్జీవో స్టేట్ కోఆర్డినేటర్ అశోక్, జిల్లా కోఆర్డినేటర్ కొండం నాగరాజు, సీఎఫ్ఎల్ కౌన్సిలర్లు గౌలికారు యుగంధర్, గుండాల మహేష్, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు రాత్రివేళ పోలీస్ నిఘా పెంచాలి

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రివేళ నిఘా కట్టుదిట్టం చేయాలని, పెట్రోలింగ్ నిరంతరం అప్రమత్తంగా నిర్వహించాలని జిల్లా ఎస్పి కె. నరసింహ అధికారులను ఆదేశించారు. నెలవారీ పోలీస్ అధికారుల సమీక్ష సమావేశంలో భాగంగా శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కోదాడ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్ కేసులు, ధర్యాప్తులో ఉన్న కేసుల పురోగతి, కోర్టు మానిటరింగ్, నేరస్తులకు శిక్షల శాతం పెంపు, ట్రాఫిక్ నిబంధనల అమలు తదితర అంశాలను సమీక్షించారు. ప్రతి కేసులో నాణ్యమైన ధర్యాప్తు చేపట్టి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలన్నారు. అలవాటుగా నేరాలకు పాల్పడే వ్యక్తులపై అవసరమైన షీట్లు నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో తనిఖీలను మరింత పటిష్టం చేసి నకిలీ వస్తువులు, నిషేధిత వస్తువులు జిల్లాలోకి, రాష్ట్రంలోకి రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కోదాడ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు శివశంకర్, ప్రతాపలింగం, రామకృష్ణారెడ్డి, చర మందరాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, సైబర్ సెక్యూరిటి ఇన్స్పెక్టర్ శివకుమార్, డివిజన్ ఎస్ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





డెకరేషన్ చార్జీలు పెంచి ఇవ్వాలి

ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ సందర్భంగా చర్చిలకు ఇచ్చే వైట్‌వాష్, లైటింగ్ డెకరేషన్ చార్జీలు పెంచి రూ.50వేలు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం మండల పరిధిలోని కేసారం గ్రామంలో బేతెస్థ ప్రార్థన మందిరంలో జరిగిన పాస్టర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా చర్చిలకు వైట్ వాష్, లైటింగ్ డెకరేషన్ కొరకు తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టి ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రూ.30వేలు ఇచ్చారు కానీ అది కూడా జనవరిలో ఇచ్చారని గుర్తు చేశారు. అలా కాకుండా ఈ సంవత్సరం రూ.50వేలకు పెంచి నవంబర్ 25లోపే ఇచ్చి డిసెంబర్ నెలలో జరిగే క్రిస్మస్ పండుగను క్రైస్తువులు సంతోషంగా జరుపుకునే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో శ్యామ్‌ప్రసాద్, బిషప్ ముల్లంగి జాకబ్ రాజు, రెవ. డా. జలగం జేమ్స్, పాస్టర్ యల్క ప్రభాకర్, రెవ. ఏర్పుల క్రిస్టోఫర్, రెవ. డా. పందిమార్క్, సి.హెచ్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

వాంకుడోతు మోత్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్, గిరిజన నాయకులు వాంకుడోతు మోత్య అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. వాంకుడోతు మోత్య భౌతికకాయంపై కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి, పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీకి చేసిన సేవలను, ప్రజల కోసం చేసిన కృషిని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కుల ఐలయ్య యాదవ్, జిల్లా నాయకులు మందుగుల బాలకృష్ణ, ఏపూరి సతీష్, సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ వంగూరి సత్తయ్య యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ డైరెక్టర్ మేఘావత్ రెడ్యా నాయక్, జనగాం సర్పంచ్ లోడే రఘు నివాళులర్పించారు.

200 సెంటర్లలో బుల్లెట్ ట్రైన్ సాధన వంటావార్పు

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ మార్గాన్ని సాధించాలనే డిమాండ్‌తో బుల్లెట్ ట్రైన్ సాధన సమితి ఆధ్వర్యంలో పట్టణంలో ఈనెల 21న 200 సెంటర్లలో వంటావార్పుతో వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బుల్లెట్ ట్రైన్ సాధన కమిటి సభ్యులు ప్రకటించారు. శుక్రవారం కిరాణ మర్చంట్ అసోసియేషన్ భవనంలో జరిగిన సన్నాహక కార్యక్రమంలో అఖిలపక్షాల ఆధ్వర్యంలో కార్యాచరణ రూపొందించారు. ఇందులో భాగంగా పట్టణంలోని 200 సెంటర్ల వద్ద వంటావార్పు కార్యక్రమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిరసనగా కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన అన్ని వృత్తి, వ్యాపార, వాణిజ్య, కుల, రాజకీయ, కార్మిక, మహిళా, ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్య, వైద్య సంఘాలు ముందుకు వచ్చినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బుల్లెట్ ట్రైన్ సాధన ఉద్యమ కమిటితోపాటు పట్టణంలోని ప్రముఖులు పాల్గొన్నారు.





చిన్నారులకు అక్షరాభ్యాసం

ప్రజాపక్షం/కోదాడ రూరల్ : దొరకుంట గ్రామంలోని అంగన్‌వాడీ 1, 2, 3, 4 సెంటర్ నందు చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాలకి సురేష్ పాల్గొని చిన్నారులకు స్వయంగా అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చిన్నారుల విద్యాభ్యాసానికి అంగన్‌వాడీ కేంద్రాలు తొలి మెట్టుగా నిలుస్తాయన్నారు. బాల్యం నుంచే విద్యపై ఆసక్తి పెంపొందించాలే అంగన్‌వాడీ టీచర్లు చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్ జాన్, అంగన్‌వాడీ టీచర్లు కృష్ణవేణి, నాగమణి, ఆదిలక్ష్మి, అరుణ, ఆయాలు, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

హోంగార్డుకు ఆర్థికసాయం



ప్రజాపక్షం/చివ్వెంల : చివ్వెంల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు బాలకృష్ణ గుండెపోటుకు గురై అనారోగ్యానికి గురయ్యారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని ప్రముఖ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ తరపున జిల్లా ఎస్పి కె. నరసింహ శుక్రవారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ చెక్కును పోలీస్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రమేష్‌కు అందజేసి మాట్లాడారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహించే సిబ్బంది సంక్షేమానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తామన్నారు. అనారోగ్యంతో చికిత్స పొందుతున్న బాలకృష్ణ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి విధుల్లో చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, వెల్ఫేర్ ఆర్ఎస్ఐ సాయిరామ్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ పాల్గొన్నారు

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాపక్షం/అర్వపల్లి : పాఠశాలలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ కుంటుగోల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొమ్మాల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాలలో పారిశుద్ధ్యం, మంచి నీటి సౌకర్యం, ఆవరణలో పిచ్చి మొక్కలు, దోమల నివారణ వంటి సమస్యలు లేకుండా చూడాలని సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు. సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువు పట్ల ఆసక్తిని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గద్దం ఉమా వెంకన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విత్తనాల పంపిణీ

ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్ : మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం రైతులకు ఉచితంగా వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశారు. తిరుసాగ రైతు ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్‌లో సభ్యత్వం కలిగిన రైతులకు ఒక్కొక్కరికి 20 కిలోల వేరుశనగ విత్తనాల బస్తాలను అందజేశారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జటావత్ లాలు నాయక్ ముఖ్య అతిథిగా హాజరై రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏడీవీ సరిత,మండల వ్యవసాయ అధికారి ఘంటా హర్షిత,నాంపల్లి సైదులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

19లోగా రబీ పంటల సాగు కార్యాచరణ ప్రణాళిక



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: ఈనెల 19 లోగా రబీ పంటల సాగు కార్యాచరణ ప్రణాళికను సమర్పించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు.శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులతో రబీ పంటల సాగు కార్యాచరణ ప్రణాళిక, ధాన్యం సేకరణ,భూసేకరణ,పాఠశాల విద్య తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లాలోని వ్యవసాయ,ఉద్యాన అధికారులతో కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఎల్ నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రబీ పంటల సాగు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, ఇందులో పంటల వైవిధ్యం, పంటల మార్పిడికి ప్రాధాన్యత ఇవ్వాలని, గ్రామం వారీగా ఎలాంటి పంటలు, ఎంత విస్తీర్ణంలో రైతులు సాగు చేస్తున్నారో రైతుల వారీగా వివరాలు సేకరించాలని, దీని ఆధారంగా మండల రబీ పంటల సాగు కార్యాచరణ ప్రణాళిక, జిల్లా స్థాయి ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్,ఉద్యాన అధికారి శేఖర్ తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

కట్టంగూర్ ఎఫ్‌పీఓ ప్రగతిపై నాబార్డు ప్రశంసలు



ప్రజాపక్షం/నకిరేకల్ : రైతుల అభ్యున్నతికి బాటలు వేస్తూ.. సన్న, చిన్నకారు రైతులకు అండగా నిలుస్తున్న కట్టంగూర్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ (ఎఫ్‌పీఓ) ప్రగతిపై నాబార్డు ఉన్నతాధికారులు ప్రశంసలు కురిపించారు. రైతుల సంక్షేమానికి చేపడుతున్న కార్యక్రమాలు,కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, అందిస్తున్న సేవలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నాబార్డు కేంద్ర కార్యాలయ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ రాకేష్ కశ్యప్ శుక్రవారం కట్టంగూర్ ఎఫ్‌పీఓను సందర్శించారు. సంస్థ అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి అభినందించారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలిపే లక్ష్య సాధనలో ఎఫ్‌పీఓలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలంటే యువత ఆధునిక పరిజ్ఞానం, నూతన ఆలోచనలతో సాగు వైపు రావాలని సూచించారు. నాబార్డు చీఫ్ జనరల్ మేనేజర్ ఉదయభాస్కర్,జనరల్ మేనేజర్ రాజ్యలక్ష్మి, యాదాద్రి భువనగిరి నాబార్డు అధికారి ఝాన్సీ,ఎఫ్‌పీఓ నిర్వహణ సంస్థ ఐఆర్‌డీఎస్ అధ్యక్షుడు వాడపల్లి రమేష్,సీఈవో జక్కుల రమేష్,డైరెక్టర్లు ధర్మారెడ్డి,శేఖర్,రాజు,లింగారెడ్డి,మునుగోడు ఉద్యానవన అధికారి ఆర్.విద్యాసాగర్, చైతన్య, వెంకట్,రైతులు పాల్గొన్నారు.

రైతుల రాకపోకలకు సౌకర్యంగా గ్రావెల్ రోడ్డు



ప్రజాపక్షం/దేవరకొండ; దేవరకొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆర్ అండ్ బీ అతిథి గృహం నుండి ఖిల్లా గుట్ట వెనుక భాగంలో ఉన్న వ్యవసాయ భూములకు వెళ్లేందుకు రైతుల సౌకర్యార్థం ఎస్‌డిఎఫ్ నిధులు రూ. 10లక్షలతో నిర్మించిన గ్రావెల్ రోడ్డును దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోడ్డు నిర్మాణంతో స్థానిక రైతులకు వ్యవసాయ భూములకు రాకపోకలు సులభతరం అవుతాయని, ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు, ఎరువులు, విత్తనాలు తీసుకువెళ్ళేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు సురేష్‌గౌడ్, కాశీనాథ్, నర్సింహా, వెంకటేష్‌గౌడ్, పట్టణ అధ్యక్షులు రయీస్, వేణుధర్‌రెడ్డి, దేవేందర్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

పిల్లల మార్కులే కాదు... వారి మనసులనూ చదవాలి

సూర్యాపేట జిల్లా బిడ్డ జయంత్ బాల కథనాయకుడిగా వెండితెరపైకి



ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్: పిల్లల చదువులో వెనుకబడితే మందలిస్తున్నామా..? ఇతర పిల్లలతో పోల్చి ఒత్తిడికి గురిచేస్తున్నామా..? కాని వారి మనసులో ఏమి జరుగుతుందో, వారు ఎదుర్కొంటున్న సమస్యలేమిటో ఎప్పుడైనా ఆర్ధం చేసుకునే ప్రయత్నం చేస్తున్నామా..? ఇలాంటి ఎన్నో ఆలోచింపజేసే ప్రశ్నలకు వెండితెరపై సమాధానం చెప్పే ప్రయత్నమే జయంత్ @ ది జింగో పెన్ బాలల చిత్రం. పిల్లల చదువు, వారి మానసిక సంఘర్షణలు, తల్లిదండ్రుల అవగాహన, చిన్నారుల్లో ఆత్మ విశ్వాసం పెంపొందించాల్సిన అవశ్యకత వంటి సున్నితమైన అంశాలతో రూపొందించిన ఈ చిత్రం నవంబర్ 14న రాష్ట్ర వ్యాప్తంగా విడుదల కానుంది. సూర్యాపేట పట్టణంలోని తిరుమల మల్టీప్లెక్సిలోనూ ప్రేక్షకుల ముందుకు రానుంది. సూర్యాపేట జిల్లా నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన బొలిశెట్టి ప్రవీణ్ పోలీస్‌శాఖలో సిఐఆ విధులు నిర్వహిస్తున్నారు. ఆయన భార్య బొలిశెట్టి దివ్య ప్రవీణ్ నిర్మాణ బాధ్యతలు చేపట్టగా, వారి కుమారుడు జయంత్ ఈ చిత్రంలో బాల కథనాయకుడిగా నటించారు. మన ప్రాంతానికి చెందిన జయంత్ బాల నటుడిగా వెండితెరపై అదుగుపెడుతున్న ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా ప్రజలు అతడిని ప్రోత్సహించి, ఈ మంచి ప్రయత్నానికి అండగా నిలవాలని సిఐ బొలిశెట్టి ప్రవీణ్, బంధువులు మిత్ర బృందం బంధు శ్రీధర్‌బాబు, బొలిశెట్టి మధు, బంధు వీరయ్య, తొగరు మల్లిఖార్జున్, పత్తి పాక వేణు, సంధ్యాల వినోద్, సోమిశెట్టి లింగయ్య, నంద్యాల వెంకటనారాయణ లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.



భూ సర్వేపై ప్రజాభిప్రాయ సేకరణ

ప్రజాపక్షం/చండూరు :గ్రామంలో చేపట్టనున్న భూ సర్వేపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు కుమ్మందానిగూడెంలో గ్రామ సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆర్‌డిఓ వందనపు శ్రీదేవి విహాజరై గ్రామస్తుల నుంచి భూ సర్వేకు సంబంధించిన అభిప్రాయాలు, సూచనలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆర్‌డిఓ శ్రీదేవి మాట్లాడుతూ భూ సర్వే ప్రక్రియలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని అన్నారు. గ్రామస్తుల అభిప్రాయాలు, సూచనలను పరిగణనలోకి తీసుకొని సర్వే నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామస్తులు తమ భూములకు సంబంధించిన సమస్యలు,హద్దుల వివాదాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమాకాంత్ శర్మ,బోడంగపర్తి సర్పంచ్ బొమ్మల సుగుణమ్మ,ఉప సర్పంచ్ ముత్యాలు,ఆర్ఐ మురళి,సుజావుద్దీన్,రెవెన్యూ అధికారులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో విఫలం



ప్రజాపక్షం/నకిరేకల్ : ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మండిపడ్డారు.శుక్రవారం చందుపట్ల శివారులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. మార్కెట్లలో ధాన్యం పోసి 25 రోజులు దాటుతున్నా కొనుగోళ్లు సాగకపోవడం అధికారుల, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోందన్నారు.రైతుల ఆవేదనను ఆసరాగా చేసుకుని మిల్లర్లు సిండికేట్‌గా మారి పగటిపూటే దోపిడీకి పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. సన్న రకానికి ప్రారంభంలో రూ.4,400 నుంచి రూ.4,500 వరకు పలికిన మద్దతు ధరను,ప్రభుత్వ అనవసర జోక్యం నెపంతో మిల్లర్లు తగ్గించి కొనుగోలు చేస్తూ రైతులకు నష్టం కలిగిస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్ రావు, నాయకులు పెండెం సదానందం,టి ప్రభాకర్ రావు,సిల్వేరు ప్రభాకర్,రాచకొండ వెంకన్న, ఇమ్మడపాక వెంకన్న,మల్లయ్య పాల్గొన్నారు.

ప్రతి మాదిగ విద్యార్థి వర్గీకరణ ఫలాలు ఉపయోగించుకోవాలి

ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్ :తిరుమలగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఎంఎస్ఎఫ్ విద్యార్థిని, విద్యార్థులతో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ ముఖ్యుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంఆర్‌పిఎస్ జిల్లా సీనియర్ నాయకులు , మండల ఇంచార్జి బొజ్జ చిన్న మాదిగ హాజరై మాట్లాడుతూ ఎంఆర్‌పిఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి, ఎన్నో కష్టాలు, కన్నీళ్లకు ఓర్చి దండోరా ఉద్యమాన్ని 32 ఏండ్లకు పైగా వెన్నుచూపకుండా నడిపించి ఎస్సి వర్గీకరణ సాధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఇరిగి రామన్న మాదిగ, సీనియర్ నాయకులు బొల్లంపల్లి అంజి మాదిగ,విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాపక్షం/మునగాల: మండల కేంద్రంలోని 65వ జాతీయ నెంబర్ రహదారిపై ఫ్లైఓవర్ పైన ఆగి ఉన్న లారీని విజయవాడ నుండి హైద్రాబాద్ వెళ్తున్న డిసిఎం వాహనం వెనుక నుండి ఢీకొట్టడంతో ఈ ప్రమాదంలో డిసిఎం డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదంలో డిసిఎం డ్రైవర్ వాహన క్యాబిన్‌లో ఇరుక్కపోవడంతో మృతదేహాన్ని బయటకు తీసేందుకు పోలీసులు, గ్రామస్తులు చాలసేపు ఇబ్బంది పడ్డారు. అనంతరం మృతదేహాన్ని బయటకు తీసి మృతదేహాన్ని అంబులెన్స్‌లో కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు మునగాల ఎస్ఐ సంజీవరెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతుని వివరాలు తెలియరాలేదు.

నూతన దంపతులకు ఆశీర్వాదం



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; మండల కేంద్రానికి చెందిన టివి9 రిపోర్టర్ భీమనపల్లి అశోక్ దీప దంపతులు నిర్వహించిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమంలో శుక్రవారం దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంఎల్ఏ జగ్గారెడ్డి, ప్రభుత్వ విప్, ఎంఎల్సీ బల్మూరి వెంకట్‌లు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో పార్థ మెంట్ కో ఆర్డినేటర్ ఎంఏ. సిరాజ్‌ఖాన్, డిసిసి ప్రధాన కార్యదర్శి ఊట్కూరి వేమన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టివి అందజేత



ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్ : మండలంలోని శ్రీరాంపురం ప్రాథమిక పాఠశాల కు దాత వజ్ర తేజ రైస్ ఇండస్ట్రీ డైరెక్టర్ చిట్టిప్రోలు వెంకటేశ్వర్లు 43 ఇంచుల ఆండ్రాయిడ్ మరియు స్మార్ట్ టెలివిజన్ అందజేయడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు ఫరీద్ మాట్లాడుతూ మా పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న చిట్టిప్రోలు వెంకటేశ్వర్లుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు మల్లీశ్వరి,ఇమామ్,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎల్-నినోపై గ్రామసభ

ప్రజాపక్షం/నాంపల్లి :మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో శుక్రవారం ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడిన వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు, రైతులకు ముందస్తు అవగాహన కల్పించేందుకు వడ్డేపల్లి సర్పంచ్ జంపాల లక్ష్మి సైదులు అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు.గ్రామసభలో సర్పంచ్ మాట్లాడుతూ ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుషిపాక యాదయ్య,గ్రామ పంచాయతీ కార్యదర్శి శివ కుమార్,వార్డు సభ్యులు జెట్టన బోయిన శంకర్, తిర్మణి అశోక్,పోలగోని లక్ష్మమ్మ,బుర్రి నీరజ,కాటిక మంగమ్మ,బుషిపాక నాగరాజు,అంగన్‌వాడీ కేంద్రం టీచర్ నవనీత,ఆశా వర్కర్ జి. అండాలు,ఫీల్డ్ అసిస్టెంట్ బుషిపాక నగేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క కొత్త పింఛన్ ఇవ్వలే

ప్రజాపక్షం/దేవరకొండ; గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పేదలకు ఒక్క కొత్త పింఛన్ కూడా మంజూరు చేయని అలాంటి బిఆర్ఎస్ నాయకులు నేడు ప్రజల సంక్షేమం గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని సాయి శివ ఫంక్షన్ హాల్‌లో దేవరకొండ మండలానికి చెందిన 1,150 మంది లబ్ధిదారులకు నూతన చేయాత పింఛన్ల మంజూరు ఉత్తర్వుల పంపిణి చేశారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు పింఛన్ల కోసం ఎదురుచూసే పరిస్థితి ఉండేదని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని



విమర్శించారు.ఈకార్యక్రమంలో సంబందిత అధికారులు, మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, నర్సింహా, వెంకటేష్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు సురేష్‌గౌడ్, పట్టణ అధ్యక్షులు రయిస్, వేణుధర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రాంసింగ్, కౌన్సిలర్లు, మండల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

కబడ్డీ, వాలీబాల్ క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ



ప్రజాపక్షం/చండూరు : కౌన్సిల్ ఫర్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ లోని లక్ష్ బ్లూ బెల్ పాఠశాలలో ఫస్ట్ రాష్ట్ర స్థాయి అండర్14,అండర్17 సంవత్సరాల బాల బాలికల కబడ్డీ, ఖోఖో మరియు వాలీబాల్ పోటీలు తేదీ 11112026 నుండి 12112026 వరకు జరిగాయి.ఈ రాష్ట్రస్థాయి పోటీలలో కబడ్డీ, వాలీబాల్ అండర్14 సంవత్సరాల బాలురు విభాగంలో నల్గొండ జిల్లా చండూరు మండలం జట్టు తరపున మర్యానికేతన్ పాఠశాలకు చెందిన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఫైనల్‌లో రంగారెడ్డి జిల్లా ,నల్లగొండ జిల్లా జట్లు తలపడగా, నల్లగొండ జిల్లా కబడ్డీ మరియు వాలీబాల్‌లో మొదటి బహుమతి పొంది మెడల్, ట్రోఫిని కైవసం చేసుకుంది.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ పద్మాలత, ప్రిన్సిపాల్ సిస్టర్ కల్పన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా కౌన్సిల్ ఫర్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గడ్డి గోపాల్ సాయిబాబా,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండీ రహమత్‌కు క్రీడారంగాల్లో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

కోతుల బెడద నివారణకు ఎస్ఐకి వినతి

ప్రజాపక్షం/రామన్నపేట: రామన్నపేట మండల పరిధిలోని బోగారం గ్రామంలో రోజురోజుకూ తీవ్రమవుతున్న కోతుల బెడద నుంచి రైతులను, ప్రజలను రక్షించేందుకు గ్రామ వాస్తవ్యులు రాపోలు శ్రీకాంత్ రామన్నపేట సబ్ ఇన్స్పెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అంద జేసారు. గ్రామంలో కోతుల సంచారం విపరీతంగా పెరిగిపోవడంతో పంట పొలాల్లో రైతులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. అంతేకాకుండా, ఇళ్లలో తిరుగుతూ ప్రజలపై దాడులు చేస్తుండటంతో గ్రామస్థులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఎనిమల్ వెల్ఫేర్ బోర్డ్ ఆఫ్ ఇండియా గుర్తింపు పొందిన బ్లూ క్రాస్ ఆఫ్ హైదరాబాద్ సంస్థ ద్వారా గ్రామంలో ప్రత్యేక అవగాహన



సదస్సు నిర్వహించాలని కోరారు. జంతు సంక్షేమ చట్టాలకు లోబడి, చట్టబద్ధమైన మార్గాల ద్వారా ఈ సమస్యను ఎలా పరిష్కరించుకోవచ్చనే దానిపై గ్రామ ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించేందుకు సహకరించాలని విన్నవించారు. ఈ సమస్య తీవ్రతను గుర్తించిన ఎస్సై స్పందించి తగిన చర్యలు తీసుకునే దిశగా పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో అక్రమాలు



వడపర్తిలో నిరసన

ప్రజాపక్షం/భువనగిరి రూరల్: యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వడపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులపై వివాదం చెలరేగింది. గ్రామసభ నిర్వహించకుండానే అధికార పార్టీ నాయకులు తమకు అనుకూలమైన, ఆర్థికంగా స్థోమత ఉన్నవారికి ఇళ్లు కేటాయించారని ఆరోపిస్తూ శుక్రవారం గ్రామస్థులు పంచాయతీ సమావేశాన్ని ప్రజలు అడ్డుకున్నారు. గ్రామంలో 140 దరఖాస్తులు రాగా, రెండు విడతల్లో కలిపి 31 ఇళ్లు మంజూరయ్యాయి. అయితే, పార్టీ జెండా కప్పుకుంటేనే ఇళ్లు వస్తుందని స్థానిక నేతలు బెదిరిస్తున్నారని, పక్షవాత బాధితుల్లాంటి నిరుపేదలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే విచారణ జరిపి అర్హులకు న్యాయం చేయాలని ఉపసర్పంచ్ బిచ్చల సుగుణమైసయ్య, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమములో వార్డ్ మెం బర్స్ జమల్పురం వెంకటేష్, మేడమైన బాలయ్య, బీఆర్ఎస్ కార్యకర్తలు మేడమైన మల్లయ్య, పంగటి కొండల్ రెడ్డి, జూపల్లి సురేష్, జిన్నా వెంకటేష్, పండల వెంకటేష్, దాసరి రామంజి, జిన్నా శంకరయ్య, తుమ్మల బాబు, తుమ్మల శ్రీరాములు, తుమ్మల రవి, ఉడమరి సంజీవ , గ్రామస్థులు పలుపురు పాల్గొన్నారు.



రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం

ప్రజాపక్షం/నకిరేకల్ : రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి నష్టపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పిఏసిఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు,మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ జానీ మియా సూచించారు. శుక్రవారం మండలంలోని నోముల గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చే ముందు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా శుభ్రపరచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పొట్టబత్తుల జయమ్మ వెంకటేశం,మార్కెట్ కమిటీ డైరెక్టర్ వరకాంతం శేఖర్‌రెడ్డి,పీఏసీఎస్ డైరెక్టర్ సామ సత్తిరెడ్డి,ఏఈఓ ఏ.లింగయ్య పాల్గొన్నారు.

జంకుతండా అంగన్‌వాడీ టీచర్‌ను తొలగించాలి



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మిర్యాలగూడ మండలం జంకుతండా గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్ రాణిని వెంటనే విధుల నుంచి తొలగించి, స్థానికులకు అవకాశం కల్పించాలని గ్రామ సర్పంచ్ మేరావత్ చిన్నదనమ్మ అధికారులను కోరారు. శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. గత ఏడు నెలలుగా అంగన్‌వాడీ టీచర్ అందుబాటులో లేకపోవడంతో ఓటరు నమోదు, సర్ ప్రక్రియ నిర్వహణలో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని తెలిపారు.విధులకు సక్రమంగా హాజరు కాకపోవడం వల్ల గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు సకాలంలో పౌష్టికాహారం అందక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై నల్గొండ జిల్లా కలెక్టర్, స్థానిక శాసనసభ్యులు, సిడిపిఓలకు ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ గ్రామ సభలో ఉప సర్పంచ్ చరణ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ



ప్రజాపక్షం/నాంపల్లి :మండల కేంద్రంలో ప్రజా పాలనలో భాగంగా శుక్రవారం 70 మంది లబ్ధిదారులకు రూ.22,79,000 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు.మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య,కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి రాజు,నాంపల్లి ఉప సర్పంచ్ పానుగంటి నిర్మల వెంకటయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పూల యాదగిరి పాల్గొన్నారు.

మర్యాదపూర్వక కలయిక

ప్రజాపక్షం/రామన్నపేట: రామన్నపేట మండల పరిధిలోని కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన అఖిలభారత గౌడ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు పరిటాల రవి గౌడ్ అంబర్‌పేట్ శ్రీనివాస్ యాదవ్ ని హైదరాబాదులో సంపూర్ణ హోటల్ దగ్గర పెద్ద అంబర్‌పేటలో మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడుకోవడం జరిగింది.



భారీ ట్రాక్టర్ ర్యాలీ

ప్రజాపక్షం/రామన్నపేట: నవంబర్ 15న నల్లగొండలో జరగనున్న అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభల సందర్భంగా నిర్వహించే భారీ బహిరంగ సభకు రైతాంగం అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ పిలుపునిచ్చారు. జాతీయ మహాసభల బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం మునిపంపుల గ్రామంలో రైతులతో కలిసి భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఎర్రజెండాలు చేతబూని, రైతు నినాదాలతో గ్రామంలో ఉత్సాహభరితంగా ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, నాయకులు తొలుపునూరి శ్రీనివాస్ శాఖ కార్యదర్శులు తాళ్లపల్లి జితేందర్ పాల్గొన్నారు.

జిల్లా గిరిజనమోర్చా ప్రధాన కార్యదర్శిగా మాలోత్ రమేష్ నాయక్

ప్రజాపక్షం/తుర్కపల్లి: యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శిగా తుర్కపల్లి మండలం భీల్యా నాయక్ తండాకు చెందిన మాలోత్ రమేష్ నాయక్ నియమిస్తున్నట్లుగా గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు అజ్మీర కిషన్ నాయక్ తెలపారు. మాలోత్ రమేష్ నాయక్‌కు శుక్రవారం నియామక పత్రాన్ని అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా మాలోత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ, నాపై నమ్మకంతో బీజేపీ జిల్లా గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శిగా నియమించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపి, భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, పార్టీ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తానన్నారు. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.తన నియామకానికి సహకరించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చయ్య తుర్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు మేకల శ్రీనివాస్ యాదవ్,పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్



ప్రజాపక్షం/తుర్కపల్లి: ప్రజాప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా అందించే ప్రక్రియలో ప్రభుత్వ పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన పెన్షన్ల పత్రాలను అర్హులైన లబ్ధిదారులకు శుక్రవారం అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రజాపాలన ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. సమాజంలోని పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన వారికి ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.పేద కుటుంబాలకు ఆసరా పెన్షన్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, ప్రతి నెలా అందే పెన్షన్తో వారి నిత్యావసర అవసరాలకు ఆర్థిక తోడ్పాటు లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎమ్మార్వో రవి కుమార్, ఎంపీడీఓ గీతారెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, తుర్కపల్లి పిఏ సీఎస్ చైర్మన్ శంకర్ నాయక్,మాదాపూర్ సర్పంచ్ సీతా రాజు, సర్పంచ్‌లు, భాస్కర్ రెడ్డి, జేరిపోతుల కరుణాకర్, సోమల్ల వెంకటేష్ పాల్గొన్నారు.

ఘనంగా నాగుల చవితి వేడుకలు





ప్రజాపక్షం/హుజూర్‌నగర్: నాగుల చవితి పండుగను హుజూర్‌నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా నాగేంద్రస్వామి భక్తులు ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం ప్రముఖ ఆలయాల ప్రాంగణంలో, సమీపంలో ఉన్నటువంటి నాగేంద్రస్వామి పుట్టలను సందర్శించి పుట్టలలో పాలుపోసి, గుడ్డు ఉంచి, పసుపు, కుంకుమలు చల్లి కొబ్బరికాయలు కొట్టి, పూలదండలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రజాపక్షం/నేరేడుచర్ల: నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మహిళలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో నాగుల చవితి పూజలను ఘనంగా నిర్వహించారు.నాగుల చవితి సందర్భంగా ఆలయాల, పుట్టల వద్ద భక్తుల సందడి నెలకొంది.

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : నాగుల చవితి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా భక్తులు శుక్రవారం నాగదేవతకు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లోని దేవాలయాల్లో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం మహిళలు నాగదేవత చుట్టూ ప్రదక్షిణలు చేసి, దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.



ప్రజల్లో చైతన్యం కలిగించడమే లక్ష్యంగా రచయితల సంఘం

జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పెద్దిరెడ్డి గణేష్



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : సమాజంలో జరుగుతున్న పరిణామాలను అక్షరాల రూపంలో ప్రజలకు చేరవేస్తూ, ప్రజల్లో చైతన్యం కలిగించడమే లక్ష్యంగా సూర్యాపేట జిల్లా రచయితల సంఘం ముందుకు సాగుతోందని జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పెద్దిరెడ్డి గణేష్ తెలిపారు. శుక్రవారం ఆయన జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హుజూర్‌నగర్, కోదాడ, తుంగతుర్తి, సూర్యాపేట నాలుగు తాలూకాల్లో రచయితల సంఘాలను ఏర్పాటు చేసి, జిల్లా స్థాయిలో కవులు, రచయితలను ఒకే వేదికపైకి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని కవులు, రచయితలు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న రచయితల ప్రతిభను వెలికితీసి, వారందరిని ఒక నిర్దిష్ట మైన ప్రణాళికతో ముందుకు నడిపించాలన్నది సంఘం ప్రధాన ఉద్దేశమన్నారు. సమాజహితమైన కథలు, కవిత్వం, సాహిత్య రచనల ద్వారా ప్రజలకు అవసరమైన సమాచారాన్ని అందించడంతో పాటు, సమాజంలో చోటుచేసుకుంటున్న అన్యాయాలు, సమస్యలపై అక్షరాలతో స్పందిస్తామన్నారు. రచయితలు ఏ రాజకీయ పక్షానికో కాకుండా ప్రజల పక్షాన నిలబడి తమ కలాలతో పోరాడాలని నిర్ణయించుకుంటున్నట్లు స్పష్టం చేశారు. సమాజాన్ని మంచి మార్గంలో నడిపించడం, ప్రజల్లో చైతన్యం, సామాజిక స్పృహ కలిగించడం, ప్రజలను మేల్కొలపడం జిల్లా రచయితల సంఘం ప్రధాన లక్ష్యాలని వివరించారు. సమావేశాలు, సాహిత్య కార్యక్రమాలు, రచనల ద్వారా ప్రజలకు చేరువవుతామని చెప్పారు. ప్రతి తాలూకాలో ప్రజాస్వామ్య పద్ధతిలో రచయితల సంఘాలను ఏర్పాటు చేసి, వాటిని జిల్లా సంఘంగా సమన్వయం చేయడం ద్వారా సూర్యాపేట జిల్లా రెండు తెలుగు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచే ప్రయత్నం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రజావాగ్గేయ కారుడు గోరేటి వెంకన్న, అధ్యక్షులుగా మీలా మహదేవ్ వ్యవహరించనుండగా, సీనియర్ జర్నలిస్టు తాడి ప్రకాష్, కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యులు ప్రసేన్, తిరుపతికి చెందిన సప్తగిరి, లిటరరీ ప్రతినిధి శ్రీశైలకుమార్ తదితర ప్రముఖులు హాజరుకానున్నట్లు తెలిపారు. అదేవిధంగా సూర్యాపేట మునిస్పల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది జ్యోతి ప్రజ్వలన చేస్తారని, పెద్దిరెడ్డి రాజా, వై. వెంకటేశ్వర్లు, షఫీఉల్లా తదితర నాయకులు ఇంకా సాహితీవేత్తలు పాల్గొననున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో మనం వికాస వేదిక సభ్యులు గెల్లి అంజన్ ప్రసాద్, వీరయ్య చిట్టిపాక, కక్కిరేణి చంద్రశేఖర్, బోసగిరి భాస్కర్, తోట శ్యాంప్రసాద్ పాల్గొన్నారు.



యువజన ఉత్సవాల్లో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినికి ప్రథమ బహుమతి

పద్య రచనలో ప్రతిభ చాటిన మధియా ఫిర్దౌస్..
జిల్లా స్థాయి పోటీలకు అర్హత

ప్రజాపక్షం/నల్లగొండ : నల్లగొండలోని కేపీఎం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో గురువారం జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు వివిధ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ పోటీల్లో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన బీఎస్సీ ఫార్మసీ ప్రథమ సంవత్సరం విద్యార్థిని మధియా ఫిర్దౌస్ పద్య రచన (పోయెట్రీ రైటింగ్) విభాగంలో ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. ఈ విజయంతో ఆమె తదుపరి స్థాయి పోటీలకు అర్హత సాధించింది.విద్యార్థిని సాధించిన విజయంపై కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. శ్రీనివాస రాజు,కళాశాల సాంస్కృతిక విభాగం కన్వీనర్ యు. శంకర్‌తో పాటు అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేస్తూ మధియా ఫిర్దౌస్‌ను అభినందించారు.భవిష్యత్తులోనూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు



ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్ : ప్రొఫసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని వ్యవసాయ పరిశోధనా స్థానం, కంపసాగర్ శాస్త్రవేత్తలు శుక్రవారం తిరుమలగిరి మండలంలోని తిరుమలగిరి,శ్రీరాంపురం,సబావత్ తండా గ్రామాల్లో వివిధ పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.వ్యవసాయ పరిశోధనా స్థానం,కంపసాగర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ అండ్ హెడ్ డాక్టర్ అనిల్ కుమార్,సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వి.శ్రీధర్, డాక్టర్ నళిని మరియు ఉద్యానశాఖ అధికారి మురళి,వ్యవసాయ విస్తరణ అధికారులు అరవింద్, సమీర్,ఉద్యాన విస్తరణ అధికారి జనార్ధన్ తదితరులు ఈ పర్యటనలో పాల్గొన్నారు.పత్తి పంటలో రసం పీల్చే పురుగుల నివారణకు వ్యవసాయ శాఖ, విశ్వవిద్యాలయం సిఫారసుల మేరకు ఫిప్రోనిల్ 2 మి.లీ.లీటరు నీటికి లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.4 మి.లీ.లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిక్కు నాయక్,లోకేష్ రెడ్డి,శివ రెడ్డి,తుల్జ,బిక్షం రెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

కోదాడ, తమ్మరలో భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు

ప్రజాపక్షం/కోదాడ: పట్టణ పరిధిలోని తమ్మర నాగేంద్ర స్వామి పుట్ట వద్ద నాగుల చవితి వేడుకలను శుక్రవారం ఆలయ కమిటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సంతానం లేని మహిళలు తెల్లవారుజాము నుంచే పుట్టకు నీళ్లుపోసి పాసుసార పడుకున్నారు. ఆలయ కమిటి సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.



